క్లుప్తంగా

ఇస్కాన్ పోటీలలో ఎస్పీడబ్ల్యూ ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ

తిరుపతి సిటీ: శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా జిల్లా స్థాయిలో ఇస్కాన్ సంస్థ నిర్వహించిన పలు పోటీలలో పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ విద్యార్థినులు ప్రతిభ కనబరచి బహుమతులు అందుకున్నారు. వారిని ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ సోమవారం కళాశాలలో ప్రత్యేకంగా అభినందించి మాట్లాడారు. ఇస్కాన్ నిర్వహించిన భాగవతం, రామాయణం, భారతం వంటి పౌరాణిక అంశాలపై ఇంగ్లీష్, తెలుగు భాషలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో ప్రతిభ చాటి గెలుపొందడం కళాశాలకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ సీ.భువనేశ్వరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులపై ఎంపీపీ సమీక్ష



ఏపీఓ జ్యోతిశ్రీతో మాట్లాడుతున్న ఎంపీపీ

తిరుపతి రూరల్: మండలంలో ఏడాది కాలంలో చేసిన ఉపాధి హామీ పనులపై ఎంపీపీ మూలం చంద్రశేఖర్‌రెడ్డి ఏపీఓ జ్యోతిశ్రీతో సోమవారం సమీక్షించారు. మండలంలో చాలా చోట్ల ఉపాధి పనులు చేయకనే చేసినట్లు బిల్లులు డ్రా చేసినట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అవినీతి, అక్రమాలపై దృష్టి పెట్టి, సామాజిక తనిఖీలు, బహిరంగ విచారణల్లో ఏం తేల్చారని ప్రశ్నించారు. దీనిపై ఆమె బదులిస్తూ, తాను ఇటీవల బదిలీపై వచ్చానని, గతంలో పనిచేసిన ఏపీఓ మమత ఆధ్వర్యంలో జరిగిన పనులపై ఇప్పుడు సోషల్ ఆడిట్ జరుగుతోందని సమాధానం ఇచ్చారు. మంగళవారం నిర్వహించే బహిరంగ విచారణలో ఉపాధి పనుల అవినీతిపై ఎవరూ నిలదీసినా ఏపీఓతోపాటు ఎంపీడీఓ రామచంద్ర సమాధానం చెప్పాలని ఎంపీపీ స్పష్టం చేశారు.

'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'కు 30 వినతులు



కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ అనిల్

తిరుపతి తుడా: తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 30 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. ఫోన్ ద్వారా 13 మంది, 17 మంది నేరుగా సమస్యలను నివేదించారు. 50వ వార్డు కార్పొరేటర్ బోకం అనిల్.. తిమ్మినాయుడుపాలెంలో కొత్త రోడ్లు వేయాలని, సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మ్యాంగో నగర్ లయన్స్ క్లబ్ ప్రమాణ స్వీకారం



మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న క్లబ్ సభ్యులు

పాకాల: మండలంలోని దామలచెరువులో లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ సీవీ.భానుమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా జి.రెడ్డిబాషా, సెక్రటరీగా జి.నాగూర్‌బాషా, కోశాధికారిగా నిజాముద్దీన్, క్లబ్ సభ్యులు ఎస్.ఇమ్రాన్, అన్సర్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పేదల దుప్పట్లు, అలాగే టైలరింగ్ శిక్షణ పొందిన 47 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అడ్మిన్ కె.రాజారెడ్డి, క్లబ్ సభ్యులు జి.రామయ్య, కేఎస్.మస్తాన్, ఆర్వీ.ప్రసాద్, కె.యాసునుల్లా, మాధవి, వేణుగోపాల్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సీనియర్ జర్నలిస్ట్ ఫోరం జాతీయ మహాసభలు

తిరుపతి కల్చరల్: కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురం వేదికగా ఈనెల 19 మంగళవారం నుంచి 22వ తేదీ వరకు సీనియర్ జర్నలిస్ట్ ఫోరం జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఏపీ రాష్ట్ర వెటరన్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు టి.జనార్ధన్, ఎం.నరేంద్ర రెడ్డి తెలిపారు. సోమవారం వారు మీడియాతో మాట్లాడారు. 21 రాష్ట్రాల నుంచి 250 మంది సీనియర్ జర్నలిస్టులు ఈ మహాసభలకు హాజరవుతున్నారని తెలిపారు. దేశ వ్యాప్తంగా జాతీయ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని చర్చించి డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. మూడు దశాబ్దాలుగా పాత్రికేయ రంగంలో వివిధ హోదాల్లో పనిచేసిన వారికి నెలకు రూ.20 వేలు పెన్షన్ ఇవ్వాలని, అలాగే జర్నలిస్టులకు రైల్వే పాసులు పునరుద్ధరణ, ఏడాదికి రూ.10 లక్షలు ఆరోగ్య బీమా, పీఎఫ్ అమలులో వెటరన్స్‌కు జరుగుతున్న ఇబ్బందులు తొలగించాలని మహాసభల్లో తీర్మానం చేయబోతున్నట్లు తెలిపారు.

నిరసనల హోరు

- ఇళ్ల స్థలాల కోసం తిరుపతి, చంద్రగిరిలో సీపీఐ ధర్నా

తిరుపతి రూరల్: తిరుపతి అర్బన్, రూరల్ మండలాల్లో ఇల్లు లేని నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తిరుపతి ఆర్డీఓ కార్యాలయం వద్ద సీపీఐ నాయకులు ధర్నా చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు మాట్లాడారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీలను ఏర్పాటు చేసిందని, అయితే చాలా మంది వివిధ కారణాలతో ఇళ్లను నిర్మించుకోలేదన్నారు. కొంత మంది నామమాత్రంగా కట్టి వదిలేశారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. పట్టణ ప్రజలకు 2 సెంట్లు, గ్రామీణ ప్రాంత వాసులకు 3 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆర్డీఓ రామ్మోహన్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి జే.విశ్వనాథ్, నగర సహాయ కార్యదర్శి బండి చలపతి, నగర కార్యవర్గ సభ్యులు ఎన్‌డి. రవి, ఎన్.శివ, ఉదయ్‌కుమార్, నాగరాజు, మహేంద్ర, మంజుల, రత్నమ్మ, పద్మనాభరెడ్డి, మునీశ్వర, రామకృష్ణ, కాలయ్య, బాబు, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో..

చంద్రగిరి: రాష్ట్రంలో భూ సమస్యలతో పాటు ఇళ్ల స్థలాల సమస్యను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, మండల సమితి కార్యదర్శి శ్రీరాములు మాట్లాడారు. మండలంలో ఐతేపల్లె, శానంబట్ల, ఎం.కొంగలవారిపల్లె, తొండవాడ ప్రాంతాలలో జగనన్న కాలనీలలో అర్హులైన పేదలకు గత ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇచ్చిందన్నారు. ఈ ప్రాంతాల్లో ఒక్క సెంటు స్థలంలో ఇళ్ల నిర్మాణం చేశారని, ఇవి ఏమాత్రం సరిపోవని కూటమి నేతలు అప్పట్లో రాద్ధాంతం చేశారని, తాము అధికారంలోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి మూడు సెంట్లు, అర్బన్ ప్రాంతాల్లో ఉన్న వారికి రెండు సెంట్లు ఇస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి 14 నెలలు దాటినా ఇప్పటికీ హామీని నెరవేర్చ లేదని విమర్శించారు.

ఆ ఇళ్ల పట్టాలకు స్థలాలు చూపించండి

గతంలో మంత్రిగా పనిచేసిన గల్లా అరుణ కుమారి 70 మంది ఆటో, భవన నిర్మాణ కార్మికులకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని, ఇప్పటికీ ఆ స్థలాలు చూపలేదని ధ్వజమెత్తారు. జగనన్న కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీటీ దివాకర్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో తిరుపతి ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు రాజా, లాజరస్ బాబు, పార్వతి, ఉమాపతి బాబు, వాసు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై కూటమి ప్రభుత్వం వివక్ష

తిరుపతి కల్చరల్: రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై వివక్ష, దాడులు పెరుగుతున్నా, దళితుల భూములు అన్యాక్రాంతమవుతున్నా చర్యలు తీసుకోకుండా కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తోందని దళిత సంఘాల నేతలు ధ్వజమెత్తారు. దళితులపై కూటమి ప్రభుత్వం తీరును నిరసిస్తూ అంబేడ్కర్ యువజన సంఘాలు, బహుజన విద్యార్థి సంఘాలు, బహుజన ఉద్యోగ సంఘాలు సోమవారం ఆర్టీసీ బస్టాండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేశాయి. అఖిల భారత అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది చింతమాకుల పుణ్యమూర్తి, దళిత ఉద్యోగ సంఘాల నేత సుబ్రమణ్యం, మహిళా ప్రొఫెసర్ డాక్టర్ తులసి మాట్లాడారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయినా కూటమి ప్రభుత్వంలో ఉదాసీనంగా వ్యవహరిస్తోందని, రాజ్యాంగ బద్ధంగా దళిత, గిరిజన ఉద్యోగులకు కల్పించాల్సిన ప్రమోషన్లలో కూడా తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఇకనైనా దళితుల సమస్యలను పరిష్కరించకపోతే దశల వారీగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బహుజన ఎంప్లాయీస్ నేతలు పద్మనాభం, రఘురాములు, బహుజన మహిళా సంఘాలు, బహుజన విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారు.

దొంగ ఓట్లతోనే అధికారం!

తిరుపతి అర్బన్: ఈవీఎంలను అడ్డుపెట్టుకుని దొంగ ఓట్లతో గద్దెనెక్కిన వారికి పాలించే హక్కులేదని కాంగ్రెస్ పార్టీ నేతలు గళం విప్పారు. సోమవారం స్థానిక పంచముఖ ఆంజనేయ స్వామి గుడి నుంచి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల కమిషన్, కేంద్ర ప్రభుత్వ తీరును జిల్లా అధ్యక్షుడు బాలగురవం బాబు, తిరుపతి నగర అధ్యక్షుడు చిట్టిబాబు ఎండగట్టారు. ఓట్ చోర్-గద్దే ఛోడ్ నినాదాలు చేశారు. త్వరలో జరగనున్న బిహార్ ఎన్నికల్లో బీజేపీ తోపాటు మిత్రపక్ష పార్టీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈవీఎంలతో అధికారంలోకి వచ్చిన పార్టీలకు వచ్చే ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నేతలు రాంభూపాల్‌రెడ్డి, వెంకట నరసింహులు, మురళీకృష్ణ, శివశంకర్, స్వరూప్ నాయక్, శివ బాలాజి, గోపి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల చోరీకి పక్కాగా కేంద్రం స్కెచ్

తిరుపతి కల్చరల్: ఎన్‌డీఏ ప్రభుత్వం భారత ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేస్తోందని, బిహార్‌లో జరగనున్న ఎన్నికల్లో ఓట్ల చోరీకి పక్కాగా స్కెచ్ వేసి, 60 లక్షల దొంగ ఓట్లు చేర్పించిందని, దీని వెనుక ఎన్నికల కమిషన్ ఉందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ చింతామోహన్ ఆరోపించారు. ఓట్ల చోరీని నిరసిస్తూ చింతామోహన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మోదీ, అమిత్‌షా కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం నడుచుకుంటోందని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు రవి, తేజోవతి, రావణ్, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.



తిరుపతి ఆర్డీఓ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు



కూటమి ప్రభుత్వం తీరును వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న దళిత సంఘాల నేతలు



తిరుపతిలో కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ నేతలు

నోటీస్ బోర్డు

- తారకరామ స్టేడియం, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఉదయం 9 నుంచి అథ్లెటిక్స్ స్పోర్ట్ మీట్.
- స్విమ్స్ శ్రీపద్మావతి ఆడిటోరియంలో మధ్యాహ్నం 2 గంటలకు 6వ గోల్డ్‌మెడల్ చైర్ ఓరేషన్ కార్యక్రమం.

'రెప్కో'లో మెగా డిపాజిట్ మేళా

తిరుపతి ఎడ్యుకేషన్: రెప్కో బ్యాంకులో మెగా డిపాజిట్ మేళాను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు చీఫ్ మేనేజర్ పి.స్వర్ణదీపిక పిలుపునిచ్చారు. సోమవారం ఆ బ్యాంకులో మేళాను ప్రారంభించి ఆమె మాట్లాడారు. ఈ మేళాలో సీనియర్ సిటిజన్లకు 8.25శాతం, ఇతరులకు 7.75శాతం వడ్డీ సదుపాయం కల్పిస్తున్నామని, అలాగే మహిళలకు, 18ఏళ్లలోపున్న పిల్లలకు ప్రత్యేక డిపాజిట్ పథకాలు ఉన్నాయన్నారు. తమ బ్యాంకు 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ.140కోట్లు నికర లాభాన్ని ఆర్జించిందని, ఇది బ్యాంకు చరిత్రలోనే అత్యధికమని, తమ బ్యాంకు చైర్మన్ ఈ.సంతానం రూ.22.90కోట్లు డివిడెంట్ చెక్కును కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షాకు అందజేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్ పి.తంగరాజు, మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల రహిత సమాజానికి తోడ్పాటునివ్వండి

–వైద్యులకు కమిషనర్ మౌర్య పిలుపు

తిరుపతి తుడా: రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన పీ–4లో బంగారు కుటుంబాలకు వైద్యులు అందరూ మార్గదర్శకులై తోడ్పాటునివ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య వైద్యులకు పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి ఇండియన్ మెడికల్ అసోసియేషన్, అప్నా నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడారు. రాష్ట్రంలో పేదలు లేని సమాజం ఆవిర్భావమే పీ-4 లక్ష్యమని, ఆ దిశగా వైద్యులు కూడా ఇతోధికంగా ప్రభుత్వ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. దీనిపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్, అప్నా సానుకూలంగా స్పందించింది. కార్యక్రమంలో ఐఎంఏ నగర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఆర్ రెడ్డి, అప్నా అధ్యక్షులు డాక్టర్ రవి రాజు, డాక్టర్ వెంగమ్మ, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ జనార్దన్, డాక్టర్ ఆశాలత, డాక్టర్ వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ మౌర్య

ఆదెం చెంచు రామిరెడ్డికి నివాళి



ఆదెం చెంచురామిరెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



వరలక్ష్మికి నివాళులు అర్పిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: మండలంలోని దుర్గ సముద్రానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరుడు ఆదెం చెంచు రామిరెడ్డి ఆకస్మికంగా మృతి చెందారు. ఇది తెలుసుకున్న ఆ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోమవారం రామిరెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

పాకాలలో వరలక్ష్మికి..

పాకాల: స్థానిక న్యూకాలనీలో ఉంటున్న వైఎస్సార్ సీపీ నేత ఎస్.నవీన్ తల్లి వరలక్ష్మి ఆదివారం మరణించారు. ఇది తెలుసుకున్న జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి సోమవారం ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, ఎంపీపీ లోకనాథం, నాయకులు కపిలీశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, యతీశ్వర్‌రెడ్డి, సెంథిల్, ఖాదర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

'బర్డ్' అభివృద్ధికి కృషి



డాక్టర్ వెంకారెడ్డి

తిరుపతి తుడా : బర్డ్ ఆస్పత్రి అభివృద్ధికి కృషి చేస్తానని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆర్‌ఎంఓ రామ్మూర్తి తదితరులు అభినందించారు.

రాష్ట్ర గీత రచయితను గౌరవిద్దాం



మస్తానమ్మ

తిరుపతి అర్బన్ : తిరుపతి నగరంలోని లక్ష్మీపురం సర్కిల్‌లోని రాష్ట్ర గీత రచయిత శంకరంబాడిని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అధికార భాషా సంఘం మాజీ సభ్యులు డాక్టర్ మస్తానమ్మ తెలిపారు. గరుడ వారధి కింద విగ్రహం ఉండడంతో పూలమాల వేసేందుకు కూడా వీలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విగ్రహం వద్ద మెట్లతో కూడిన నిచ్చెన ఏర్పాటు చేయాలని కోరారు. సోమవా ఈ మేరకు కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో ఆర్జీ సమర్పించారు.

లాకర్‌లో వస్తువుల చోరీ

తిరుమల : తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం లాకర్‌లో భక్తుల బ్యాగులోని రూ.10వేల నగదు, సెల్‌ఫోన్లు చోరీకి గురయ్యాయి. వివరాలు.. వైజాగ్‌కు చెందిన దేవలింగం, శకుంతల, గోవింద తదితరులు శ్రీవారి దర్శనానికి ఈనెల 16న తిరుమలకు వచ్చారు. పీఏసీలో లాకర్ తీసుకుని తమ బ్యాగులను అందులో ఉంచి సర్వదర్శనానికి వెళ్లారు ఆదివారం ఉదయం లాకర్ తాళాలు తీసి చూడగా చోరీ అయినట్లు గుర్తించి విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

జాతీయ చెస్ పోటీలకు త్రిపురాంబిక



తిరుపతి ఎడ్యుకేషన్ : రాష్ట్రస్థాయి అండర్–17 బాలిక చెస్ చాంపియన్‌షిప్‌లో తిరుపతి చెందిన క్రీడాకారిణి త్రిపురాంబిక ప్రతిభను చాటారు. ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. పలువురు అభినందనలు తెలిపారు

టీటీడీ ఉద్యోగి ఇంట్లో భారీ చోరీ

తిరుపతి క్రైం: టీటీడీ ఉద్యోగి ఇంట్లో భారీ చోరీ జరిగిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. క్రైమ్ సీఐ ప్రకాష్ కథనం :టీటీడీ వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న శ్రీనివాసులు ఈ నెల 14న హైదరాబాద్‌కి వెళ్లాడు. దీన్నే అదునుగా భావించి దొంగలు పడ్డారు.సోమవారం వేకువజామున ఇంటికి చేరుకోగా మెయిన్ గేట్‌తోపాటు ఇంటి తలుపులు కూడా పగలగొట్టి ఉన్నాయి. సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. 207 గ్రాముల బంగారు, 460 గ్రాములు వెండి చోరీ అయినట్లు గుర్తించారు. క్లూస్ టీంతో వేలి ముద్రలను సేకరించారు. పాత నేరస్తులే దొంగతనానికి పాల్పడినట్లుగా తేల్చారు.

కొరత లేకుండా ఎరువులు

తిరుపతి అర్బన్ : రైతులకు కొరత లేకుండా ఎరువులందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మార్కెఫెడ్ డైరెక్టర్ రామకృష్ణమ నాయుడు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన మాట్లాడారు. రబీ సీజన్‌లో ఎరువుల పంపిణీకి ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. అలాగే తాము సరఫరా చేసిన ఎరువులకు చెల్లించాల్సిన మొత్తాన్ని జాప్యం లేకుండా చెల్లించాలని స్పష్టం చేశారు.

చేనేత హస్తకళా ప్రదర్శన ప్రారంభం

తిరుపతి కల్చరల్: త్యాగరాజ కల్యాణ మండపంలో చేనేత హస్తకళా ప్రదర్శనను సోమవారం రాత్రి 7 గంటలకు చేనేత హస్తకళాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ప్రారంభించారు. నిర్వాహకుడు శ్రీకాంత్ మాట్లాడుతూ, ఈ ప్రదర్శన సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఉంటుందని, అన్ని రకాల చేనేత వస్త్రాలతో పాటు హస్తకళా వస్తువులు, గృహోపలంకరణ వస్తువులు అందుబాటు ధరలకే విక్రయిస్తామని, దీనిని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



చేనేత హస్తకళా ప్రదర్శనను తిలకిస్తున్న డాక్టర్ పసుపులేటి

స్విమ్స్ నర్సులకు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు

తిరుపతి తుడా: స్విమ్స్‌లో సుమారు 600మంది నర్సులు పనిచేస్తున్నారని, వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి సోమవారం స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. స్విమ్స్ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, కార్మికులకు, మహిళా కార్మికులకు వి శ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై డైరెక్టర్ సానుకూలంగా స్పందించా రు. నర్సులకు ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామని, సమస్యలు నేరుగా తెలియజేయవచ్చన్నారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ రామ్, జీఎం గోపి, ఆదికృష్ణయ్య, సీఐటీయూ నగర నేత వేణుగోపాల్, స్విమ్స్ యూనియన్ అధ్యక్షుడు సూరి, ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి మారి ముత్తు, జనార్ధన్, రాజా, గోపి, కోటయ్య , పీవీ మునికృష్ణ,మునీంద్ర, రాజశేఖర్ పాల్గొన్నారు.

సీఎండీని కలిసిన జనశక్తి విద్యుత్ ఎంప్లాయీస్ నేతలు

తిరుపతి రూరల్: ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో కొత్తగా రిజిస్టర్ చేసుకున్న ఆంధ్రప్రదేశ్ స్టేట్ జనశక్తి విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ నేతలు సీఎండీ సంతోషరావును సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే, వివిధ డైరెక్టర్లకు, సీఎండీకి ఆ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు అళహరి సుధాకర్, రాష్ట్ర అధ్యక్షులు తోకల అశోక్ కుమార్ కార్యవర్గ సభ్యులను పరిచయం చేశారు. కార్యక్రమంలో యూనియన్ తిరుపతి డిస్కం అధ్యక్షుడు అనంత శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీరాం మల్లికార్జున, కోశాధికారి పి.సోమశేఖర్, ఉపాధ్యక్షులు ఐ.వెంకటాద్రి, జాయింట్ సెక్రటరీ టి.పోతులయ్య, కార్యవర్గ సభ్యుడు జి.సోమశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట రమేష్, రాష్ట్ర నాయకులు సిహెచ్. నరసింహ రాజు, నెల్లూరు సర్కిల్ నాయకులు కేవీ.ప్రసాద్, వి.మునిరామకృష్ణ, కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర నాయకులు కొట్టే అయ్యప్ప, బంగారు వెంకటేష్, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ఎస్వీయూ ముట్టడి: ఎస్ఎఫ్ఐ

తిరుపతి సిటీ: ఎస్వీయూలో సమస్యలను పరిష్కరించకపోతే త్వరలో వర్సిటీ పరిపాలనా భవనాన్ని ముట్టడిస్తామని ఎస్ఎఫ్ఐ వర్సిటీ కార్యదర్శి వినోద్ హెచ్చరించారు. సోమవారం వర్సిటీలోని సమస్యలపై సోమవారం కరపత్రాలు ఆవిష్కరించి ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ, నెలలు గడుస్తున్నా యూజీ, పీజీ పరీక్షా ఫలితాలు ప్రకటించకపోవడం దారుణమన్నారు. వర్సిటీలోని వసతి గృహాలలో మెస్ బిల్లులు పేద విద్యార్థులు కట్టలేని స్థితికి పెంచేశారని, నాణ్యమైన ఆహారం సైతం హాస్టళ్లలో పెట్టడం ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీల కో–ఆర్డినేటర్ అశోక్, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కూలును దత్తత తీసుకున్న పూర్వ విద్యార్థి

పాకాల : మండలంలోని చెన్నుగారిపల్లె ఎంపీపీ పాఠశాల, ప్రహరీకి రంగులు వేయిస్తున్నట్లు ఎంఈఓ బాబ్జి తెలిపారు. బార్లీకొండబంగ్లా గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త, నేత తులసీరామ్ రూ.30,000 వెచ్చించి ఈ పనులు చేయిస్తున్నట్టు సోమవారం చెప్పారు. అలాగే భవిష్యత్తులో పాఠశాలకు అన్ని సదుపాయాలను కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారని, ఇదే కోవలో మండలంలోని అన్ని పాఠశాలల్లో కూడా పాఠశాల పూర్వ విద్యార్థులు తమ గ్రామాల్లోని పాఠశాలలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని కోరారు.

అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి కల్చరల్: రాస్–ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్ట్ తిరుపతి ప్రాంతంలో అంగన్‌వాడీ సహాయకురాలు ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు టెన్త్ పాసై 21 నుంచి 35 ఏళ్లలోపు ఉన్న స్థానిక వివాహిత మహిళలు అర్హులని, ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ, నేటివిటీ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. మంగళం–1, వినాయకనగర్–2, ప్రగతి నగర కొర్లగుంట–5 అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులు ఖాళీలు ఉన్నాయని, ఆసక్తి గల వారు ఈనెల 26వ తేదీలోపు పూర్తి వివరాలతో దరఖాస్తులను ఎయిర్ బైపాస్‌రోడ్డులోని రాస్ ప్రధాన కార్యాలయంలో అందజేయాలన్నారు.

అధ్యాపకుల తొలగింపు దారుణం

తిరుపతి సిటీ: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎస్వీయూ అగ్రకులాలు దళిత అధ్యాపకులను చిన్నచూపు చూస్తున్నాయని ఎస్వీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండి నాగరాజు పేర్కొన్నారు. తాత్కాలిక అధ్యాపకుల తొలగింపుపై ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. వర్సిటీలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న దళిత అధ్యాపకులపై ఉద్దేశపూర్వకంగా వేటు వేశారని, కుల రాజకీయాలు వర్సిటీలో రాజ్యమేలుతున్నాయని విమర్శించారు. తొలగించిన అకడమిక్ కన్సల్టెంట్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గంగమ్మకు వెండి ఆభరణాల సమర్పణ

తిరుపతి కల్చరల్: టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్ అర కేజీ వెండితో తయారు చేయించిన కడియాలు, కాళ్లపట్టీలను సోమవారం శ్రీతాతయ్యగుంట గంగమ్మకు సమర్పించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, శాప్ చైర్మన్ రవి నాయుడు చేతుల మీదుగా వీటిని ఆలయ ఈఓ. ఏ.జయకుమార్‌కు అందజేశారు.



గంగమ్మకు సమర్పించిన వెండి ఆభరణాలు